ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
15-3-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 42 పేజీలు: 8+16 వెల: 6.50

నిజామాబాద్‌లో కస్టోడియల్ మరణం 3లో
కక్ష్యలో క్షేమంగా స్పేడెక్స్ ఉపగ్రహాలు 5లో

## ప్రతి రైతుకు ప్రత్యేక ఐడి కార్డు

### మూడేళ్లలో పూర్తికి కేంద్రం నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త :** దేశంలోని ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే తనదైన ప్రత్యేకమైన రైతు ఐడి కార్డులు ఇచ్చేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. రాబోయే మూడు సంవత్సరాలలో ఆరు కోట్ల మంది ఈ కార్డులను పొందనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నిర్వహించే ఈ ఐడిలు, భూమి రికార్డులు, పశువుల యాజమాన్యం, నాటిన పంటలు మరియు పొందిన ప్రయోజనాలతో సహా వివిధ రైతు సంబంధిత డేటాకు అనుసంధానించబడతాయి. రైతుల విశ్వసనీయ డిజిటల్ గుర్తింపుగా సేవలందిస్తూ, ఇది దేశంలోని అగ్రిస్టాక్‌లో కీలకమైనదిగా ఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేవేశ్ చతుర్వేది వెల్లడించారు. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే దిశగా ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక గుర్తింపు కార్డును అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించనునట్లు తెలిపారు. కనీస మద్దతుధర(ఎంఎస్‌పి) మరియు కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రోగ్రామ్‌తో సహా >>2



హోలీ సంబురాలు: శుక్రవారం హైదరాబాద్ కోకాపేటలోని 60 అంతస్తుల ఆకాశహార్మ్యంపై నుంచి వెదజల్లిన రంగుల జల్లు

# కొత్త పద్దులో వినూత్న పథకాలు!



### 19న అసెంబ్లీకి సమర్పించనున్న సర్కార్

### రూ. 3.20 లక్షల కోట్లతో ప్రతిపాదనలు

### యువ వికాస, ఉపాధి పథకాలకు ప్రాధాన్యం

### రైతు, మహిళా సంక్షేమానికి పెద్దపీట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి14:** సమాజంలోని అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా, పరిమిత ఆర్థిక వనరులతోనే ఫలవంతమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయటంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినట్లు సమాచారం. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల వేదికగానే వర్గాల వారీగా పథకాలు,కేటాయింపులు ఉండేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతన పథకాల వల్ల కాంగ్రెస్ శ్రేణులు మరింత గెలుపు బాటలో పయనించే విధంగా ఉపకరిస్తుందని భావిస్తున్నారు. తాజాగా గ్రాడ్యుయేట్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని చవి చూసిన అధికార కాంగ్రెస్ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పుంజుకునేందుకు బాటలు వేయనుంది. ప్రభుత్వ ఇమేజ్ మరింత పెరిగే విధంగా కొత్త పథకాలు ఉండాలని భావిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి సభ విజయవంతం కావటంతో ప్రభుత్వానికి ఊపును ఇచ్చింది. ఇదే తరహాలో రైతులు,యువత ఇలా వివిధ వర్గాలను ప్రసన్నం చేసుకునేలా పథకాలను రూపకల్పనచేయటం, వీలైనంతమంది లబ్దిదారులకు ఈపథకాల ఫలాలు చేరాలనేది ప్రభుత్వలక్ష్యంగా కనిపిస్తోంది. భవిష్యత్‌లో వీరంతా కాంగ్రెస్ సర్కార్‌కు సహకరించేలా చూడాలనేప్రణాళికతో ప్రభుత్వంముందుకు వెళ్లనుంది. ఈనెల 19న అసెంబ్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి దాదాపు 3లక్షల 20వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలు ప్రవేశపెట్టనున్నారని సమాచారం. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా పలు కొత్త పథకాలను ప్రకటించున్నారని సమాచారం. మరిన్ని వర్గాలను ఆకర్శించే విధంగా ఈ పథకాలను ఉండనున్నాయని తెలుస్తోంది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కోటీలోని మహిళా విశ్వవిద్యాలయంలో ప్రకటిం చారు. రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ >>2



చిరంజీవికి యుకె పార్లమెంటు ప్రతిష్టాత్మక అవార్డు

సినీ రంగానికి అందించిన విశేష సేవలకు గుర్తింపుగా జీవిత సాఫల్య పురస్కారం

తెరలో

# విఆర్ఓ, విఆర్ఎలకు నెలాఖరులో నోటిఫికేషన్

- 10,954 గ్రామస్థాయి రెవెన్యూ ఆఫీసర్ పోస్టులను ఆమోదించిన కేబినెట్
- విధివిధానాల ముసాయిదా రెడీ
- విఆర్ఓలకు సైతం పరీక్ష తప్పనిసరి

**హైదరాబాద్, మార్చి 14 ,ప్రభాతవార్త :** రాష్ట్రంలో 10,954 గ్రామస్థాయి రెవెన్యూ ఆఫీసర్ పోసులకు ఇటీవల కేబినెట్ ఆమోదం తెలిపింది.రాత పరీక్ష ద్వారానే వీటిని భర్తీ చేయాలని ప్రాథమికంగా నిర్ణయించిన ప్రభుత్వం ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కసరతు చేస్తున్నటు తెలిసింది. దీనికి సంబంధించిన విధి విధానాల ముసాయిదాను అధికారులు రెడీ చేసి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి అందజేసినట్లు సమాచారం. ఈ అసెంబీలో సమావేశాల లోపు సిఎం రేవంత్ రెడ్డి పరీక్షకు సంబంధించిన ముసాయిదాను పరిశీలించి తుది రూపమిచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే పరీక్ష నిర్వహణ, సిలబస్ కోసం టిజిపిఎస్సి అధికారులతో సంప్రదింపులు పూర్తయ్యాయి. పరీక్షల ద్వారానే నియామకాలు చేపడుతామని మంత్రి పొంగులేటి ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. అలా అయితేనే ఎలాంటి విమర్శలు రావని ప్రభుత్వం భావిస్తున్నది. విఆర్ఎ నుంచి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఉద్యోగం పొందిన వీఆర్వోలు సైతం పరీక్ష రాయాల్సిందేనని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే 6 నుంచి 24 ఏళ్ల రెవెన్యూ సర్వీసు కలిగి ఉన్న వారిని వెనక్కి తీసుకోవడానికి పరీక్ష ఏమిటని సదరు విఆర్వోలు ప్రశ్నిస్తున్నారు. పరీక్ష చాలా సింపుల్‌గా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. సాధారణ ప్రశ్నలతో పాటు రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలే ప్రధానంగా ఉండనున్నట్లు తెలిసింది.

గ్రామ స్థాయిలో పని చేసే రెవెన్యూ అధికారికి ఏ స్థాయి అవగాహన ఉండాలో అదే తరహాలో ప్రశ్నావళి ఉంటుందని సమాచారం. అంటే ఏమేం పనులు చేశారో, నియామకం తర్వాత చేయనున్నారో.. వాటికి సంబంధించిన అంశాల ప్రాతిపదికనే ఎగ్జామ్ ఉండనున్నట్లు తెలిసింది. ఈ పరీక్ష కోసం పుస్తకాలు తిరగేయాల్సినంత పని ఉండదంటున్నారు. ఇతర సిలబస్ పుస్తకాలు చదవాల్సిన అవసరం ఉండదని కూడా చెబుతున్నారు. అనుభవం కలిగిన వారే కావడంవల్ల పని ఆధారిత పరీక్ష రాయడం పెద్ద కష్టమేం కాదని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు. త్వరలోనే పరీక్ష మోడల్, తేదీ వంటి అంశాలు ప్రకటించే అవకాశం ఉంది. ఏపిపిఎస్సి, టిఎస్‌పిఎస్సి ద్వారా ఎంపికైన విర్వోలు ఈ పరీక్షను ఇంకా తేలిగ్గా రాయగలరనే అభిప్రాయం ఉంది.నేటికీ గ్రామ స్థాయి రెవెన్యూ అధికారి పేరుపైన క్లారిటీ రాలేదు. గతంలో వీఆర్వోగా, >>2



శుక్రవారం గ్రూప్-3 ఫలితాలు విడుదల చేస్తున్న టిజిపిఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం

# గ్రూప్-3 ఫలితాల్లోనూ పురుషులదే హవా

### టాప్-36లో ఒక్కరే మహిళ

### 1365 పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్ష

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** గ్రూప్-3 ఫలితాల్లోనూ పురుషులదే హవా కొనసాగింది. ఈ నెల 10న ప్రకటించిన గ్రూప్-1తోపాటు.. 12న ప్రకటించిన గ్రూప్-2 ఫలితాల్లో పురుషులే టాప్ ర్యాంకర్లుగా కొనసాగగా.. శుక్రవారం ప్రకటించిన గ్రూప్-3 ఫలితాల్లోనూ పరుషులదే హవా కొనసాగింది. టాప్-36 ర్యాంకుల్లో ఒక్కరే మహిళా అభ్యర్థి ఉన్నారు. గ్రూప్-3 ఫలితాల్లో 339.23 మార్కులతో 2295819138 నంబర్‌కి చెందిన అభ్యర్థి టాపర్‌గా నిలిచాడు. >>2

## వ్యవసాయ భూముల్లో సోలార్ పంట

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాత వార్త:** తెలంగాణలోని రైతులు ఇక నుంచి తమ వ్యవసాయ భూముల్లో సాధారణ పంటలకు భిన్నంగా సోలార్‌పంట పండించొచ్చు. అందుకు అనుగుణంగా అధికారులు విధివిధానాలు రూపొందించారు. ఇందుకు గాను రైతుల వ్యవసాయ పొలం గట్లపై సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. రైతులు తమ వ్యవసాయ పొలాల్లో సోలార్ యూనిట్లు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది. బీడు భూములు లేదా పొలం గట్లపై ప్లాంట్ల ఏర్పాటు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నారు. ప్రధా >>2

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజీవ్ యువ వికాసం



### రూ. 6 వేల కోట్ల వ్యయంతో 5 లక్షల మందికి లబ్ధి

### నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ


**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం రేవంత్‌రెడ్డి సర్కారు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందుకోసం సంబంధిత వర్గాల నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. తెలంగాణలో మొత్తం 5 లక్షలమంది కోసం ఈ పథకం కింద రూ.6,000 కోట్లు ఖర్చు చేయనుంది. సంక్షేమశాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ఈ పథకంద్వారా రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 4,200 మందికి చొప్పున లబ్ధి చేకూరుతుంది. ఈపథకానికి బ్యాంకు లింకేజీని పెడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక ఏడాది బిసి కార్పొరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్లకు రూ.2,500 కోట్లు కేటాయించారు అలాగే, ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాల కోసం రూ.2,136 కోట్ల కేటాయింపు జరిగింది. ట్రైకార్‌లో స్వయం ఉపాధి పథకాలకు రూ.657.96 కోట్లను కేటాయించారు. ఇక మైనార్టీ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్ల కేటాయింపు జరిగింది. వీటిని రాజీవ్ యువ వికాసం స్కీమ్‌కి వాడతారు. ఈ మేరకు దీనికి సంబంధించి >>2

# ఇక క్యూఆర్ కోడ్‌తో 'స్మార్ట్' కార్డులు

### మూడు రంగుల్లో బిపిఎల్, ఆకుపచ్చ రంగులో ఎపిఎల్ కార్డులు

### కోటి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి14:** తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. కొత్త దరఖాస్తులకు రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు, పాత కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసిన వారికి కొత్త కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ ద్వారా దాదాపు కోటి రేషన్ కార్డులను పంపిణీ చేయాలని నిర్ణయించింది. కొత్తగా అందించనున్న రేషన్ కార్డులను ప్రత్యేకంగా రూపొందించారు. పోస్ట్‌కార్డు సైజులో ఉండేలా కొత్త కార్డుల ప్రింటింగ్‌లో ప్రభుత్వ లోగోతోపాటు ముఖ్యమంత్రి, పౌరసరఫరాల మంత్రి ఫొటోను కూడా ముద్రిస్తారు. రేషన్ కార్డుల వ్యవస్థలో మార్పులు రానున్నాయని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు ఇక నుంచి రెండు రకాలుగా ఉంటాయని మంత్రి స్పష్టతను ఇచ్చారు. లబ్ధిదారులను వారి ఆర్థిక స్థితిని ఆధారంగా రెండు విభాగాలుగా విభజించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి బిపిఎల్ (బిలో పొవర్టీ లైన్) కార్డులు, దాని ఎగువన ఉన్న వారికి ఎపిఎల్ (అబోవ్ పొవర్టీ లైన్) కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. బిపిఎల్ కార్డులను ట్రైకలర్‌లో, ఎపిఎల్ కార్డులను గ్రీన్ కలర్‌లో అందించే యోచన ప్రభుత్వంలో ఉందన్నారు. కొత్తగా క్యూ ఆర్ కోడ్ విధానాన్ని కూడా తీసుకొస్తామని తెలిపారు. రేషన్ షాపుల్లో బార్‌కోడ్ స్కానింగ్, బయో >>2



అమెరికాలో గ్రీన్ కార్డ్‌తోనే శాశ్వత నివాసం సాధ్యంకాదు

ఎవరికి పౌరసత్వం ఇవ్వాలో మేం నిర్ణయిస్తాం

-ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

5లో

## కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేపై ఆగంతకుల కాల్పులు

**సిమ్లా, మార్చి 14:** కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేపై గుర్తుతెలీని వ్యక్తులు కాల్పులుజరిపారు. ఈసంఘటనలో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించి ప్రస్తుతం చికిత్స చేస్తున్నారు. నిందితులనుగ ఉర్తించి అరెస్టుచేసేక్రమంలో పోలీసులు గాలింపుచరయలు ముమ్మరంచేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం >>2

## మండుతున్న ఎండలు

### $40^0$ దాటుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 14 ,ప్రభాతవార్త :** తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఎండాకాలం పూర్తిగా మొదలవకముందే సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. ఉగాది అయినా దాటకముందే రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ఉత్తర తెలంగాణ అన్ని జిల్లాల్లోనూ 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావ >>2

# వెయ్యి కోట్లతో 'హ్యామ్' రోడ్లు



### రహదారుల విస్తరణకు భారీ ప్రణాళిక

### ప్రతి నియోజకవర్గానికి ఒక 'హ్యామ్' రోడ్డు

### 60 నుంచి 100 కి.మీ నిడివితో రోడ్డు ఎంపిక

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వెయ్యికోట్ల రూపాయలతో హైబ్రీడ్ యాన్యుటి మోడల్ పద్దతిలో రోడ్లను విస్తరణ చేయడానికి కసరత్తును వేగవంతం చేసింది. రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో మహారాష్ట్రలో హ్యామ్ పద్దతిలో అభివృద్ధిచేసిన రోడ్లను తెలంగాణ ఆర్ అండ్ బి అధికారులు వెళ్లిపరిశీలించారు. మహారాష్ట్ర విధానం అధ్యయనం చేసిన ఇంజనీర్లు ఆ పాలసి విజయవంతమైందనే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ప్రయోగాత్మకంగా సుమారు రూ.1000కోట్లు కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడతగా హ్యామ్ విధానంలో రోడ్లు నిర్మించాలనే >>2

